# అమ్మ కావాలి!

బాబు నోట్లో వేలేసుకుని చాలాసేపట్నుంచీ తల్లిని గమనిస్తున్నాడు. ఎర్ర తేలులా ఉన్న తమ్ముడిని పదేపదే ముద్దు పెట్టుకుంది అమ్మ. వాడికి లాల పోసి మళ్ళీ ముద్దు పెట్టుకుంది. గంటసేపు కాలి మీద పడుకోబెట్టుకుని పౌడరు రాసి కాటుక పెట్టి నల్లటి బొట్టు ముఖంమీద బుగ్గమీద పెట్టి మళ్ళీ మళ్ళీ తమ్ముడిని ముద్దాడింది.

బాబుకి చాలా కోపంగా వుంది. తను వెళ్ళి తమ్ముడివేలు ముట్టుకుంటే వాడు ఎందుకో గుక్కపట్టి ఏడ్చాడు. వెంటనే గభీగభీ మని తన వీపుమీద రెండు గుద్దులేసి తమ్ముడిని గుండెలకు హత్తుకుని పొలిస్తూ 'పో వెధవా మీనాన్న దగ్గరికి!' అని కసిరింది అమ్మ.

బాబు గుప్పిళ్ళు బిగుసుకున్నాయి.

తమ్ముడిమీద చెప్పలేనంత అక్కసు కలిగింది.

వీడొచ్చాకే అమ్మకి తనమీద ప్రేమ పోయింది. అంతకు ముందు ఎప్పుడూ తననే ముద్దు పెట్టుకునేది.

'టీచరుగారు ఏం చెప్పార్రా బాబీ' అంటూ తను ఎన్ని రైమ్స్ అప్పచెపితే అన్ని ముద్దులిచ్చేది. పొద్దుటే లేచీ లేవగానే అమ్మా నాన్నారూ చెరో ముద్దూ ఇచ్చేవారు. ఎంతో గారంగా తను చేసే …న్నంతా భరించి తన చేత పాలు తాగించి, లాలపోసి తల దువ్వి నిక్కరు చొక్కా వేసి, పౌడరు రాసి ముద్దుపెట్టి స్కూలుకి పంపేది అమ్మ. నాన్నారి స్కూటరెక్కి టాటా చెప్తూంటే అందంగా నవ్వేది అమ్మ. మళ్ళీ సాయంత్రం బళ్ళోంచి రాగానే అప్పచ్చులు పెట్టేది. ఆడుకుని రాగానే మళ్ళీ లాలపోసి ముస్తాబు చేసి ముద్దు పెట్టుకునేది.

కానీ అమ్మ పొట్టలోకి ఈ ఎర్రతేలు వెధవ దూరంగానే అమ్మ మారిపోయింది. చిన్న పొట్ట ఉన్నప్పుడు లోపల తమ్ముడు అల్లరి చేసేవాడు కాదట. పొట్ట పెద్దదవంగానే తమ్ముడు అల్లరి మొదలెట్టాడని నాన్నారు చెప్పారు.

'అల్లరి చెయ్యకుండా వాడిని కొట్టు' అన్నాడు నాన్నారితో –

నాన్నారు అదిరిపడి 'తప్పమ్మా బాబీ! అమ్మకికూడా దెబ్బ తగలదూ' అన్నారు.

పోనీ అని ఊరుకున్నాడు తను.

ఎప్పుడూ అమ్మ పక్కలో లేందే నిద్ర పట్టదు తనకి. పీడకలలు–దెయ్యం కలలు–టీచరు చెప్పే భూతాలకథలు రోజూ కలలోకి వస్తే భయం వేసేది తనకి.

అమ్మ మారిపోయింది. తమ్ముడు వెధవకి పొట్టలో దెబ్బ తగులుతుందని తనను పడుకోబెట్టుకోదట.

నాన్నారి దగ్గర సిగరెట్టు కంపు. పైగా కాలుమీద వేస్తే 'వెధవా సరిగా పడుకో' అని దూరంగా తోసేస్తారు. తనకి మళ్ళీ కల వచ్చి భయం.

అమ్మ చిచ్చి పోయించి నిద్రపుచ్చేది. నాన్నారు మర్చిపోయారు. పక్కమీదే నిద్రలో చిచ్చి పోసేస్తే నాన్నారు రెండు పుచ్చుకున్నారు పరుపు పాడయిందంటూ.

'మరి నిద్రపోయేముందు నువ్వెందుకు చిచ్చి పోయించలేదు'–కోపంగా చూసాడు తను. కానీ నాన్నారికి అర్థమయితేనా?

మడతమంచంమీద కూలేసి 'పడుకో' అని కేకలేసారు.

భయమేసి అమ్మ పక్కలోకెళ్ళి పడుకుంటే మళ్ళీ ఎప్పుడెళ్ళిపోయిందో మడత మంచం మీద పడుకుంది తనని వదిలేసి. ఎంత కోపం వచ్చిందని!



ఈ తమ్ముడుగాడు అస్సలు బాలేడు. నల్లగా ఉన్నాడు. వాడిని బాగా ఉతకమని అమ్మకి చెప్పాలి.

వాడు నవ్వితే బాగుంటాడు. ముద్దు పెట్టుకుందామని వంగితే – 'ఎంగిలి అవతలికిపో' అంటుంది అమ్మ. ఇంకెలా?

ఎ.వి. శేషారత్నం.

అమ్మా నాన్నారు వాడిని ముద్దు పెట్టుకుంటే ఎంగిలవదేం ?

అమ్మదగ్గర బజ్జుని ఎన్నాళ్ళయిందో

అమ్మమ్మ దగ్గర పడుకోమంటుంది అమ్మ.

అబ్బ ముసలి కంపు బాబూ -

తమ్ముడికి రోజూ కొత్తచొక్కాలు వేస్తోంది అమ్మ. 'నాకో' 'అందేస్తూలు డ్రెస్సు మొన్నేగా కుట్టించాను! అవి వేసుకో-" అంది. అసయ్యంగా స్కూలు డ్రెస్సేం బాగుంటుంది ?

'అమ్మా ఇవాళ నీ దగ్గర బజ్జుంటానే -'

'వద్దమ్మా తమ్ముడికి నెప్పేడుతుంది.'

'ఎప్పుడూ తమ్ముడేనేంటే ? నాకు భయం -' మొండికేసాడు బాబు.

'నన్ను విసిగించకు. మధ్యాహ్నమంతా చంటి వెధవతో నిద్రలేదు. రాత్రి నువ్వు తయారవుతావా ? అమ్మమ్మ గ్గరికి గాని నాన్నారి దగ్గరికి గాని పోయి పడుకో-'

'ఏంవద్దు - తమ్ముడినే పడుకోబెట్టు, రోజూ వీడే ఎందుకు పడుకుంటాడు ?

'వెధవ ప్రశ్నలెయ్యకు వెళ్ళు-మంచం ఎక్కకు - మట్టికాళ్ళతో' వేద బాబుని విసుక్కుంది.

'తమ్ముడి వెధవని చంపేస్తాను'— బాబు గుప్పిళ్ళు బిగుసుకున్నాయి. వాడి కళ్ళు, ముక్కు కోపంతో అదురుతున్నాయి.

హడలిపోయింది వేద.

'ఛీ వెధవ పేచీలొద్దన్నానా ? నీకు ఆకలేస్తోందిగానీ అమ్మమ్మ అన్నం పెడుతుంది తిని నాన్నారి దగ్గరికి పో

'నువ్వే పెట్టు.'

ప్రాణం విసుగెత్తి రెండు అంటించింది వేద. బాబు ఏడుస్తూ కాళ్ళు చేతులు కొట్టుకుంటూ మంచం పక్కనే కింద దొర్లి దొర్లి నిద్రపోయాడు.

* * *

చిన్న బాబుకి స్నానం చేయించి పౌడరు బొట్టు కాటుక పెట్టి చొక్కా తొడిగి ముద్దు పెట్టుకుంది వేద.

బాబు తదేకంగా చూస్తున్నాడు. వాడిని కూడ దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుంది.

చిన్నవాడిని ఉయ్యాలలో పడుకోబెట్టి వంట గదిలోకి వెళ్ళింది. పావుగంట కాకముందే పసివాడి హృదయ విదారకమైన ఏడుపు వినిపించేసరికి గుండెలదురుతుంటే పరుగెత్తుకొచ్చింది.

ఉయ్యాల దగ్గరకి ఎప్పుడు ఈడ్చుకొచ్చాడో చిన్న స్టూలుతెచ్చి దానిమీద నుంచుని వున్నాడు బాబు. వాడి చేతిలో పెద్ద రాయి. ఉయ్యాలలో పసివాడు గుక్కపట్టి ఏడుస్తున్నాడు.

పిశాచాన్ని చూసినట్లనిపించి కెవ్వుమంది వేద.

అంతా చీకటి — లైటువేసి పరుగెత్తుకొచ్చాడు రాజారావు.


'వేదా ! మళ్ళి పీడకల వచ్చిందా ?' ఆదుర్దాగా వుంది అతని కంఠం.

'బాబు చిన్నవాడిని బతకనివ్వడండీ'. రెండు చేతుల్లో తలపెట్టుకుని బావురుమని ఏడ్చింది వేద.

'ఛీ ఊరుకో పిల్లలు లేస్తారు. ఏమయింది నీకు. ఇందాక కూడా ఇలాంటి కలే వచ్చిందా? బాబు తమ్ముడిని చంపడమేమిటీ' — అయోమయంగా వుంది అతనికి.

దాదాపు ఒక గంట తర్వాత ఆమె






తల ప్రేమగా స్పృశించాడు రాజారావు.

'పిచ్చిదానా ! తల్లివైయుండీ పసివాడి మనసునిదేనా నువ్వు అర్థం చేసుకున్నది? ఈ కలలన్నీ నీ ఊహలు. బాబుకి తమ్ముడంటే ఎంతో ప్రేమ. నిద్రపోయేటప్పుడు వాడినికూడ రేపట్నుంచీ స్కూలుకి తీసుకెళ్తానని మారాం చేసాడు.

'మరి...'

'మనం బాబు పొరపాటు చేస్తున్నామేమో ననిపిస్తోంది వేదా !' సాలోచనగా అన్నాడతను.

'అంటే'—

బాబుది తెలిసీ తెలియని వయసు. ఈ అయిదేళ్ళూ వాడిని ఒక్కడే కొడుకని విపరీతమైన గారాం చేసాము. వాడు అడిగినదల్లా కొనిచ్చి ముద్దు చేసాం. రెండవ వాడు పుట్టగానే వాడిమీద శ్రద్ధ ఇటు మళ్ళింది మనకి. అక్కడే పొరపాటు చేసాం.'

'వాడికేం లోటు చేసాం? ఎప్పటిలాగానే చూస్తున్నాం కదండీ !'

నవ్వాడు రాజారావు.

'ఏం చూస్తున్నావు ? సమయమంతా చిన్న వాడి సంరక్షణకే సరిపోతోంది. అది పసి మనసుకేం అర్థమవుతుంది ?

వాడికి కావలసిందల్లా అమ్మ, అమ్మే అన్నం పెట్టాలి, నిద్ర పుచ్చాలి. అమ్మ దగ్గర పడుకోవాలి. అమ్మే స్నానం చేయించాలి. వీటిలో తమ్ముడు వాటా కొచ్చేసరికి వాడి లేత మనస్సు తెలియకుండానే గాయపడింది. ఇదివరలో ఒక్కసారి నిద్రపోతే అసలు లేచేవాడు కాదు. ఇప్పుడు చూడు గడియ గడియకీ లేచి విసిగిస్తున్నాడు. వాడికి నువ్వు కావాలి. వాడి అసహనం ఎందుకో వాడికే తెలియకపోయినా చిరాకు భరించలేక నోరు విడిచి నీ దగ్గర పడుకుంటానని అడిగాడు. వద్దనేసరికి కోపం వచ్చి తమ్ముడే కారణమని ఆ కోపంలో అలా అన్నాడు.'

'మరి ఎలాగండీ వీడి సంగతి ?'

'మనలాగే చాలామంది తలిదండ్రులు రెండోబిడ్డ రాగానే మొదటి వాడిని నిర్లక్ష్యం చేస్తారు. ఉదయం పేపర్లో చదివిన సంఘటన నీ మనస్సులో ముద్రపడిపోయింది కదూ !'

‘పెద్దవాళ్ళయ్యాక అన్నదమ్ముల అనుబంధం లోపించింది అని బాధ పడతాం తప్ప మనమే కారణమని తెలియదు మనకి. రెండో బిడ్డ రాబోయే ముందునుంచే పెద్దవాడిని వాడి రాకకు సిద్ధం చెయ్యాలి లేదా! వాడి లేత మనసు కర్కశమయేట్టు, తమ్ముడు అంటే ఆడుకోడానికి వచ్చే స్నేహితుడనీ వాడిని ప్రేమగా చూడాలనీ చెప్పాలి. వాడి ఒంటిమీద చెయ్యే వెయ్యనివ్వవు నువ్వు, బాబుకేమో సహజమైన కుతూహలంతో చిన్నవాడిని ముట్టుకోవాలని ఉంటుంది.’

‘పసివాడికి ఎక్కడ దెబ్బతగుల్తుందోనని భయపడ్డానుగానీ, బాబు లేత హృదయానికి తగిలిన దెబ్బను గుర్తించలేకపోయానండీ! ఒక తల్లికడుపున పుట్టకపోయినా రామలక్ష్మణులెలా కలిసిపోయారు?’ ఇంక నిద్రపొండి. అర్ధరాత్రి దాటింది.’

మళ్ళీ నీకు పీడకలలొస్తే—

‘ఇంక రావు. నా మనసులో ఆందోళన తగ్గిపోయిందిగా’

మర్నాడు స్వయంగా అమ్మే తనకి స్నానం చేయించి ముద్దులు పెట్టుకుంటూంటే బాబు లేత మనసు పొంగిపోయింది.

తల్లి మెడచుట్టూ చేతులు వేసి—‘అమ్మా! తమ్ముడిని స్కూలుకి తీసుకెళ్ళనా?’ ముద్దుగా అడిగాడు.

‘వద్దు బాబీ! తమ్ముడింకా చిన్నవాడు కదా! నీ అంత అయ్యాక తీసుకెళ్దువుగాని, ఇంటి కొచ్చాక తమ్ముడితో ఆడుకుందువుగాని.’ అంటూ మళ్ళీ గాఢంగా ముద్దుపెట్టుకుంది బాబును.

వాడి కళ్లు ఆనందంతో తళుక్కుమన్నాయి... ✱


WORLD SOUND FIGURAL CONTEST

50వేలరూపాయల విలువగల ఆకర్షణీయమైన బహుమతులను తప్పక గెలవండి.

ఉదా: మొత్తం 24, సుమారు రు 1000/– బహుమతి మీరు తప్పక గెలవండి.


| | | |
|---|---|---|
| 5 | 10 | 9 |
| 12 | 8 | 4 |
| 7 | 6 | 11 |

ప్రవేశ రుసుము లేదు.
తప్పక ఒక బహుమతిని గెలవండి

బహుమతులు ఈ విధంగా పంపిణీచేయబడినవి.
1. రు. 10,000 (పదివేలు) నగదు లేదా వెస్పామ్యాటర్.
2. రెండవ బహుమతి: వెస్కో టూ-ఇన్-వన్ మోడల్ –85, రు. 175/– లకే.
3. మూడవ బహుమతి: వరల్డ్ సౌండ్ వెస్కో ట్రాన్సిస్టర్ గ్యారంటీ చేయబడినది. హై మీడియం వేవ్ రు. 300/– విలువ గలిగినది సగం రేటుకు.
చేయవలసినది: వేసిన అంకె వేయకుండా ప్రక్కన చూపిన గళ్ళలో నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా కూడినా 30 వచ్చునట్లుగా చేయవలెను.
మొదటి ఎంట్రీకి రు. 1000/– నగదు బహూకరించబడును.
విజేతలు వారు గెలుపొందిన బహుమతిపై పోస్టేజి, ప్యాకింగ్ మరియు లైసెన్సు ఫీజు చెల్లించవలసి వుంటుంది.
ప్రమోటర్లదే తుదినిర్ణయం.
పదిహేను రోజులలోగా ఎంట్రీలు హిందీలో గాని ఇంగ్లీషులో గాని స్వంత చిరునామా వ్రాసిన కవరుతో జతచేసి ఈ దిగువ చిరునామాకు పంపండి.

PHILIX INDIA
P.O.I.E.Sahibabad-201 010, Ghaziabad.
DAM-86




TARA - CBNPW - 1210 83 - TEL